# చినుకు

మాసపత్రిక

మే-2011

వెల:రూ.10/-





# శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము


ద్వారకాతిరుమల (చిన్న తిరుపతి) ప॥గో॥జిల్లా

ఫోన్: 08829-271427, ఆలయ కార్యాలయం: 271469, ఫ్యాక్స్: 08829-271766

email:eo_dwarakatirumala@yahoo.co.in

web:www.dwarakatirumala.org


## వైశాఖమాస తిరుకళ్యాణ మహోత్సవములు

## ది 13-5-2011 నుండి 20-5-2011

**కళ్యాణం:17-5-2011** **రథోత్సవం:18-5-2011**

13-5-2011 శ్రీ స్వామివారిని పెండ్లి కుమారుని మరియు అమ్మవార్లను పెండ్లి కుమార్తెలను చేయుట

14-5-2011 హంసవాహనముపై గ్రామోత్సవము

15-5-2011 హనుమద్వాహనముపై గ్రామోత్సవము

16-5-2011 శ్రీ స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం

17-52011 శ్రీ స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం.

18-5-2011రథోత్సవం

19-5-2011 ధ్వజారోహణ మరియు అశ్వవాహనంపై గ్రామోత్సవము

20-5-2011 శ్రీ స్వామివారి శ్రీ పుష్పయాగము (పవళింపు సేవ)

### భక్తులెల్లరు శ్రీ స్వామివారిని కళ్యాణోత్సవములో పాల్గొని తరించగలరు.

గోసంరక్షణ పథకము:

దేవస్థానము 200 గోవులతో గోశాల నిర్వహించుచున్నది. గోశాల నిర్వహణకు. పశువుల మేతకు నెలకు దాతలు గోపోషణ గోదాణ గోపూజ కొరకు విరాళాలు ఇవ్వవలసిందిగా కోరడమైనది. రూ.1116/-లు. ఆపై ఎంత ఎక్కువ మొత్తంలో చెల్లించితే వారికి సంవత్సరంలో దాత కోరిన ఒక రోజు గోపూజ జరుపబడుతుంది. ఈ పథకమునకు భక్తులు సమర్పించు విరాళములను సెక్షన్ 80(జి) క్రింద ఇన్‌కంటాక్స్‌కు మినహాయింపు కలదు.

శాశ్వత అన్నదాన పథకము:

ఆలయ ప్రాంగణంలోని అన్నదాన భవనములో ఉదయం 11 గం॥ల నుండి 2 గం॥ల వరకు యాత్రీకులకు ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేయడమైనది. సాధారణ రోజుల్లో 1000 మందికి శని, ఆదివారం మరియు రద్దీ రోజుల్లో 2000 మందికి ఈ సదుపాయం ఏర్పాటు చేయబడుచున్నది. భోజనం టిక్కెట్లు స్వామివారి కళ్యాణ మండపములో ఉదయం 10.30 నుండి ఇవ్వబడును. ఈ పథకమునకు భక్తులు సమర్పించు విరాళములను సెక్షన్ 80(జి) కింద ఇన్‌కంటాక్స్‌కు మినహాయింపు కలదు.

### ఆర్జిత సేవలు

| | | | |
|---|---|---|---|
| 1.రూ. 1,000/-లు: | నిత్య ఆర్జిత కళ్యాణము | 10.రూ. 25,75,100/-లు: | వాహన పూజలు |
| 2.రూ. 500/-లు | ; వెండి గరుడ వాహనోత్సవము | 11.రూ. 10/-లు | :పూర్తి క్షవరము |
| 3.రూ. 500/-లు | :వెండి శేషవాహనోత్సవము | 12.రూ. 10/-లు | :మూడు కత్తిరింపులు |
| 4.రూ. 301/-లు | :స్నపన (శుక్రవారం మాత్రమే) | 13.రూ. 5/-లు | :దీపారాధన |
| 5.రూ. 150/-లు | :వివాహము(పురోహితుడు లేకుండా) | 14.రూ. 6/-లు | :చక్కర పొంగలి |
| 6.రూ. 130/-లు | :అష్టోత్తర శతనామార్చన | 15.రూ. 5/-లు | :లడ్డు |
| 7.రూ. 116/-లు | :ఉపనయనము(పురోహితుడు లేకుండా) | 16.రూ. 5/-లు | :పులిహోర |
| 8.రూ. 100/-లు | :సుప్రభాత సేవ(ఒక్కరికి) | 17.రూ. 2/-లు | :పటికబెల్లం |
| 9.రూ. 58/-లు | :సుప్రభాత సేవ(ఒక్కరికి) | | |

శ్రీ ఎస్.వి.సుధాకరరావు    శ్రీ ఎస్.వి.పి.జె.గోపాలరావు    శ్రీ ఎమ్.వి.ఎస్.ఎస్.విష్ణుప్రసాద్,

సకుటుంబ ఆహ్లాద వీచిక, సమాచార దీపిక

# చినుకు

మాసపత్రిక

సంపుటి - 7 : : సంచిక - 2

సంపాదకులు
**నండూరి రాజగోపాల్**
సెల్ : 98481 32208

**మే 2011**

74

పేజీలు : 64+4

అసోసియేట్ ఎడిటర్
జనార్ధన్ లంకె
సెల్ : 98485 36113

ఫీచర్స్ ఎడిటర్
సింగంపల్లి అశోక్ కుమార్
సెల్ : 98485 04649

పబ్లికేషన్ కన్సల్టెంట్
కె. రఘురామరాజు, హైదరాబాద్
సెల్ : 98493 50555

డిటిపి & లేఅవుట్
శివకుమార్ & గండు బాలు

| | | |
|---|---|---|
| సంవత్సర చందా | : ₹. | 150/- |
| 3 సంవత్సరాలకు | : ₹. | 400/- |
| 5 సంవత్సరాలకు | : ₹. | 650/- |
| జీవిత చందా | : ₹. | 3000/- |

U.S.A - 30 $

చందాలు ఎం.ఓ.
(డి.డి లేదా చెక్కులకు రు.20/-లు అదనంగా) రూపంలో
"చినుకు మాసపత్రిక, విజయవాడ"

చినుకు మాసపత్రిక,
దత్తాస్ నయాబజార్, రాజ్ యువరాజ్ థియేటర్స్ ఎదురుగా,
గాంధీనగర్, విజయవాడ - 3. Ph: 0866-6640595,
E-mail : editor_chinuku@yahoo.com
editor.chinuku@gmail.com

All Legal Matters
Subject to Vijayawada Jurisdiction only

## అక్షర చినుకులు

**శీర్షికలు**

1. సింగంపల్లి అశోక్ కుమార్ 32
2. కృష్ణ ప్రియ 33
3. జ్ఞిం 44
4. సుధామ 50
5. వాడ్రేవు వీరలక్ష్మీదేవి 53
8. ప్రియతమ్ 64

**కథలు**

1. పాలపర్తి జ్యోతిష్మతి 10
2. న్యాయపతి కమలారాంజి 48
3. కందుకూరి వెంకట మహాలక్ష్మి 57

**కవులు**

1. సజ్జా వెంకటేశ్వర్లు 08
2. జి. నరసింహమూర్తి 11
3. ఛాయరాజ్ 13
4. బి.వి.వి.ప్రసాద్ 18
6. రామతీర్థ 24
7. దేవి యాదగిరి 38
8. శైలజా మిత్ర 49
9. బుర్రా సాయిబాబు 52

**సమీక్షలు**

1. శ్రీ రామ కవచం సాగర్ 14
2. కాటూరు రవీంద్ర త్రివిక్రమ్ 60

**విశ్లేషణలు**

1. కడియాల రామమోహనరాయ్ 06
2. డా॥వై. కామేశ్వరి 20
3. డా॥ రెంటాల శ్రీ వెంకటేశ్వరరావు 29
4. కె.పి. అశోక్ కుమార్ 34

**వ్యాసాలు**

1. ఎన్.కె.బాబు 12
2. డా॥పాటిబండ్ల దక్షిణామూర్తి 17
3. వై.కె.మూర్తి 31
4. డా॥ద్వా.నా.శాస్త్రి 45

**బాల సాహిత్యం**

1. భమిడిపాటి బాలా త్రిపురసుందరి 16

**హాస్యచినుకులు**

1. వై.కె.మూర్తి 59

**ముఖచిత్రం**

శ్రీకాంత్ బాబు

## గమనిక

బట్టిప్రోలు నాగసుందరి స్మారక సంక్రాంతి కథానికల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ఒక వేదికను ఏర్పాటు చేసి ఆ వేదిక ద్వారా బహుమతి ప్రదానం చేయబడుతుంది.

---

మణ్యంస్ - చినుకు ఉగాది కథల పోటీలలో గెలుపొందిన కథలను జూన్ సంచికలో ప్రచురిస్తాము. విజేతలకు ప్రకటించిన బహుమతులను ఒక వేదిక ఏర్పాటు చేసి ఆ వేదిక ద్వారా అందజేయడం జరుగుతుంది.

# సందర్భం

సంపాదకపేజి



## "సందిగ్ధ సంధ్య"

ఏం మాట్లాడాలి? అన్నది ఇప్పుడో పెద్ద సందేహంగానూ, సంశయంగానూ మారిపోయింది. ఆడమ్ఈవ్‌లకున్నట్టు, హామ్లెట్‌కున్నట్లు మనకు రెండు ఆలోచనలు లేవు. ఆ మాటకొస్తే అసలు ఆలోచనలే లేవు. ఆలోచన లేకపోవడం ఎంత పెద్ద సమస్యో మనకి తెలుసు.అసలు ఏమీ ఆలోచించకుండా ఏ మనిషైనా ఉంటాడా? మంచో, చెడో, తప్పో, రైటో ఏదో ఒకటి ఆలోచిస్తూనే ఉంటాడు. కాని ఆలోచించాలంటే, ఒక వేళ ఆలోచించడం మొదలు పెడితే ఏదో ఒకటి మాట్లాడాలి. ఏం మాట్లాడాలి? మళ్ళీ మళ్ళీ ఎదురవుతున్న ప్రశ్న. దానిని ఎదుర్కొనడం కన్నా... అసలు ఆలోచించడం మానేస్తేనో? అన్న అభిప్రాయంవైపు మానవ సమూహం కదులుతున్న విషాదకర కాలం ఇది. "Remember that what you believe will depend very much upon what you are" అన్న porter మనకి గుర్తుకు వస్తున్నాడు. దేనిని నమ్మాలి? దేని గురించి మనం గట్టిగా గొంతెత్తి చెప్పాలి? ఇది మన నమ్మకం అని ఎలుగెత్తి ఏ విషయంపై ప్రకటించాలి? అలా ప్రకటిస్తే... మనం తెలిసి పోతామనే భయం ఎక్కడ మన రూపురేఖలు, స్వరూప స్వభావాలు, ఆలోచనలు అభిప్రాయాలు... జనం కనిపెట్టేస్తారో అన్న భయం దేన్నీ నమ్మకుండా చేస్తోంది. ఈ భయాలలోంచి పుట్టుకొచ్చే అంటువ్యాధి వెనుకబడిపోవడం. ఎవరో ఒకరి వెంట, ఏదో ఒక విషయం వెనుక, ఎవరెక్కువ మంది చెయ్యెత్తితే, ఏది ఎక్కువ పేరు తెస్తే .. వాటి వెనక పడిపోవడం. ఈ మాస్ సైకాలజీ రాష్ట్రాన్నే కాదు, దేశాన్ని కూడా రాతియుగంవైపు నడిపిస్తోంది.

గత కొద్ది రోజులుగా రాష్ట్రంలోనూ, దేశంలోనూ జరిగిన ఎన్నో విషయాలు మనకి అనేకమైన ఆలోచనలు, ఆందోళనలు కలిగించాయి. విగ్రహాల విధ్వంసం, అన్నా హజారే దీక్ష, సత్యసాయి మరణం వాటిల్లో ప్రధానమైనవి. చూస్తే ఈ మూడు చాలా భిన్నంగా కనబడుతున్నా ఈ మూడింటిలోనూ కామన్‌గా వున్నది సామాన్య మనిషిలో పేరుకొనే నమ్మకపు స్థాయీ విలువలు. బ్రెస్టె అంటాడూ "Poetry about dark times" అని. ఇప్పుడు విచిత్రమైన స్థితి ఏమిటంటే, ఏ సాహిత్యకారులైనా, సంఘసంస్కరణవాదులైనా, సమాజాభ్యుదయకాముకులైనా చీకటి గురించి గట్టిగా ఎలుగెత్తి మాట్లాడినంత మాత్రాన సరిపోదు. అసలు ఇది 'చీకటి' అని జనానికి చెప్పగలగాలి. వారిని నమ్మించగలగాలి. అప్పుడు మాత్రమే మనం చెప్పే ఏ చీకటి గురించైనా తెలుసుకుని, వారు వెలుగు వైపు ప్రయాణించగలరు. అయితే, ఈ రోజు ఆ'చీకటి' గురించే నమ్మించే ప్రయత్నంలో రచయితలు, కవులు, కళాకారులు, పత్రికా రంగంలోని వారు, మేధావులు, నిస్వార్థ సేవాతత్పరులు విఫలమైపోయిన Black decade ఇది. ఒక చీకటి దశాబ్దం.

విగ్రహాల విధ్వంసానికి చాలా రోజుల ముందు నుండే... గొప్ప కసరత్తు జరిగి, ఆ నేలపై ప్రతి ఒక్కరిని ఆ చర్య వైపు సంసిద్ధులని చేసి, వారిని అంగీకరింపచేసి, నమ్మింప చేసిన చాతుర్యం మనల్ని ఆశ్చర్యపరచవచ్చు. అనేక వేల లక్షల గొంతుకలు, అక్కడ ఆ చర్య సబబైనదే అని అరుస్తున్న వేళ మనం ఆ చీకటిని వాళ్ళకి చూపెట్టడంలో, చెప్పడంలో విఫలమైనట్టే. అసలు ఆ విగ్రహాలు అక్కడ నిర్మాణం జరిగిన సమయంలో కీలక బాధ్యత వహించిన వ్యక్తులు, దిశానిర్దేశం చేసినవాళ్ళు ఆ నేలకు చెందిన వాళ్ళే అన్న స్పృహ ఒక్కసారి గుర్తుచేస్తే... విధ్వంసానికి ముందు వాళ్ళ ఆవేశాల తీవ్రత కొంత సడలి

ఉండేది. అదే నేలపై వున్న చాలా మంది మేధావులు ఆ చర్య నిరశిస్తున్నా... విధ్వంసాలలోంచి పుట్టుకుచ్చే రాజ్యాల ఆయుష్షులు ఎంత తక్కువో చరిత్ర నిరూపిస్తున్నా... మళ్ళీ మళ్ళీ మనం ఆ విధ్వంసం వైపే కదలడం విషాదకరం. తమ నేలని, తమ సంస్కృతిని, తమ ఊపిరులని తాము కాపాడుకోవడం, దక్కించుకోవాలనుకోవడం ఎంత సబబో, పరాయి బతుకులని నలిపివేయాలనుకోవడం అంత దుర్మార్గం. 'భిన్నత్వంలో ఏకత్వానికి' ప్రతీక అయిన దేశంలో, మరో ప్రాంతపు సాహిత్య కళా సాంస్కృతిక జాడలను మనం అంగీకరించలేకపోతే, భరించలేకపోతే మరొక సాంస్కృతిక వారసత్వంవైపు ఎలా అడుగులు వేయగలం, వాటిని ఎలా సజీవంగా ఉంచుకోగలమనేది అనేకమందిని కలవరపరుస్తున్న ప్రశ్న.

అనేక రకాలైన ప్రభావాలు కలగాపులగంగా గందరగోళ పరుస్తున్న కాలంలో, అన్నాహజారే అవినీతిపై గాంధేయా తరహా ఉద్యమానికి పూనుకోవడం చాలామంది కార్పోరేట్ యువతరాన్ని, హైటెక్ జనాలని, ఎన్నారైలని, సినీతారలని, ప్రముఖులని ఆకర్షించి, లోక్‌పాల్ బిల్లువైపు ప్రభుత్వం నడిచేలా ఒప్పించగలిగింది. అందరూ ఈ విజయోత్సాహంలో ఉన్నప్పుడు... హజారే చేసిన ప్రసంగంలోని ఒక విషయం మళ్ళీ భయాన్ని రేకెత్తించింది. గుజరాత్‌లో అభివృద్ధిని కీర్తిస్తూ, మోడిని ఆయన పదే పదే పొగడటం ఆలోచించే ప్రతివాళ్ళని కంగారు పెట్టించింది. మతోన్మాద అహంకారం నరనరాన జీర్ణించుకున్న 'మోడి' ఎలా ఆదర్శప్రాయుడు అవగలడో హజారే వివరించగలరా? అవినీతిపై ఆయన చేసిన ఉద్యమం గొప్ప ప్రారంభాన్ని ఇవ్వచ్చు. కాని లౌకిక రాజ్యానికి బీటలు తీసే పరిణామాలవైపు అది దారితీయకూడదు. హజారే మీద ఉన్న నమ్మకం ఆలోచనలని ఆపేయకూడదు.

పదహారేళ్ల వయస్సులో (1940) తనో భగవంతుని అవతారంగా ప్రకటించుకుని... ప్రపంచంలో అత్యధికశాతం జనాభాకి 'పుట్టపర్తి'ని పుణ్యక్షేత్రాన్ని చేసిన సత్యసాయి మరణం, అయనని నమ్మిన, నమ్మని అందరిలోనూ గాఢమైన ఆలోచనలు రేకెత్తించింది. ఎంతోమంది వివిధ దేశాల నుండి వచ్చిన ప్రముఖులు, మన దేశంలోని అత్యున్నత నేతలు, అధికారులు, న్యాయనిపుణులు, క్రీడాకారులు, కళాకారులు, రచయితలతో పాటు... లెక్కలేనంతమంది జనం ప్రవాహమై కదిలివచ్చిన సందర్భంలో... 'బాబా' అందరి ఆలోచనలలో నిలిచిపోయారు. ఆయనే భగవంతుడిగా, లేదా ఆయనని దేవుడిగా కొలిచేవాళ్ళు కోట్లలోనే వున్నారు. సందేహంలేదు. కాని, ఆయనని దేవుడు అనడం కన్నా... ప్రేమైక జీవన సౌందర్యాన్ని, అవసరాన్ని చెప్పిన మనిషిగా భావించడంలో గందరగోళం లేదు. సత్యనారాయణరాజు సత్యసాయిగా మారిన తర్వాత ఏడున్నర దశాబ్దాలపాటు ఆయన ఈ ప్రపంచానికి అందించినదేమిటి అని ప్రశ్నించుకుంటే...నీరు పుట్టని అనంతపురంలో గంగావతరణ చేసారు. అటు మద్రాసుకు దాహాన్ని తీర్చారు. ఒక మామూలు పల్లెని సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిని చేశారు. ఆ పల్లెలోగిళ్ళని డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మరల్చారు. అన్నిటికన్నామించి 'నువ్వు పుట్టిన ఊరును వదిలిపోకు' అన్న తల్లి మాటకి లోబడి, ప్రపంచానికి పుట్టపర్తిని అధ్యాత్మిక సేవాకేంద్రంగా అందించారు. ఇంతటి గొప్ప విజయాలతోపాటు ఎన్నో చెరగని మచ్చలను పుట్టపర్తి సొంతం చేసుకుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయని, చేయలేని ఎన్నో సత్కార్యాలను సత్యసాయి ట్రస్ట్ చేసిన నేపథ్యంలో... ఆ మచ్చలు కనపడకుండానే తొలగిపోయాయి. అయితే నిజాలకన్నా నమ్మకాలే ఎక్కువన్న సత్యం బాబా మరణం మనకి తెలియచెప్పింది.

ఒక సందిగ్ధం, కాలాన్ని కప్పుతున్న వేళ, మనిషిని బతికించుకోవడానికి, బతుకును పండించుకోవడానికి మూలమైన ఆలోచనలకు ప్రాణం పోద్దాం. ఆలోచనలను ఆచరణలవైపు తీసికెళ్ళే కబుర్లను మోసుకెళదాం. మనం మాట్లాడుకుందాం. మాట్లాడుకుంటూ అభివృద్ధి శిఖరంవైపు అడుగువేద్దాం.

నండూరి రాజగోపాల్

### చినుకు ప్రచురణ ప్ర 'యోగా'

# ఇంటింటా పుస్తక వసంతం

### మనసుకీ, మేధకీ ఉల్లాసంగా...ఉత్సాహంగా

చినుకు
ప్రచురణలు

### ఎందరో పుస్తక ప్రియులు ! అందరికీ ఆహ్వానం

**వెయ్యి రూపాయలతో సభ్యులుగా చేరండి**
**రు.1650/- విలువ గల పుస్తకాలు పొందండి**

### ప్రణాళిక వివరాలు

| | | |
|---|---|---|
| 1. | నెలనెలా రెండు పుస్తకాలు చొప్పున 12 నెలల పాటు చినుకు ప్రచురించే పుస్తకాలు ఒక్కొక్కటి ₹. 50/– విలువ గలవి 24 పుస్తకాలు | ₹. 1200/– |
| 2. | చినుకు వద్ద లభించే పుస్తకాల కేటాలాగు (అంటే చినుకు ప్రచురణలూ... ప్రముఖ ప్రచురణల ప్రసిద్ధ రచనలూ...) నుంచి మీరు కోరుకున్న పుస్తకాల విలువ | ₹. 300/– |
| 3. | ఒక సంవత్సరం పాటు 'చినుకు' పత్రిక (12 సంచికలు) | ₹. 150/– |
| | మీకు లభించే మొత్తం పుస్తకాల విలువ | ₹. 1,650/– |



# పత్రికోత్సాహం

వార్షిక సంచిక ముఖచిత్రం చాలా గొప్పగా రిచ్‌గా ఉంది. పత్రికను మరింత ఎన్‌రిచ్‌గా చేస్తూ. ఐ యామ్ ప్రౌడ్ ఆఫ్ ఆర్టిస్ట్ ఉదయ్ (పాలకొల్లు) దఫా 'యే' సాక్షాత్కరించాడు. ఇమిటేషన్ కాదుగాని అదే స్ట్రోక్, అదే స్కీమ్‌గా తడుతోంది. ఆసాంతం తన బొమ్మల చేత అలరించిన వాడు వషా. ఉర్దూలో వషాకి అర్థం విశ్వాసం కదా! చిత్రకళకు రంగుల సమ్మిశ్రమానికి నిజంగా అతడిది విశ్వాసమంటే రచనలు యింకా చదవాల్సి వున్నది. కార్టూన్లు చదివి, చూసి ఆనందించి యున్నాను.

మొదటి కొన్ని కార్టూన్లు టిన్ట్ లేకుండా చాలా రిలీఫ్‌గా అగుపించాయి. మిగతా వాటిని టింట్ కొంత అసౌకర్యం గావించినవనుకుంటున్నాను. పెర్సెంటేజ్ ఆఫ్ టింట్ కొంచెం అధికమైందేమో!

వేణు సంకోజు, నల్గొండ.

ఆరవ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక పాఠకులను అలరించింది. సాహితీ ప్రియులకు నవ కవులకు కరదీపిక. ఎందరో కవులను పరిచయం చేస్తూ ప్రత్యేక సంచిక తన ప్రత్యేకతను చాటుకుంది. ఆర్టిస్టు ఉదయ్‌గార్కి సంచిక సంకలనానికి తమ తమ సాహిత్యాన్ని వ్యాసములుగా, కవితలుగా, కార్టూనిస్టులుగా అందజేసిన కవులకు కళాకారులకు అభినందనలు మీకు మా కృతజ్ఞతలు.

బండి ప్రసాదరావు, పొదగట్లపల్లి.

మీ చినుకు ప్రత్యేక సంచిక అందింది. చాలా కథలు, కవితలు వగైరా వగైరాలన్నీ వున్నాయి. పుస్తకంచూసి చాలా ఆనందం కలిగింది. కవితలు, మిగతా వాటి మాటెలాగున్నా కథలు మాత్రం చాలా ప్రచురించినప్పటికీ అందులో రెండోమూడో తప్ప మిగతా కథలు తలా తోకా లేని కథలేను. చదవడం ప్రారంభించాక చివరిదాకా చదవాలనిపించలేదు. కొన్ని కథలు దాటిస్తూ అక్కడక్కడ చదివాను. కథ అన్నాక అందులో అర్థం వుండాలి. అలాంటిది ఎందుకు ప్రారంభించారో ఎందుకు ఆ కథకి అంతుచూపి చాలో తెలీటం లేదు. పుస్తకం కష్టపడి ప్రచురించినంత అందంగా కథలులేవని రాయడానికి బాధపడుతున్నాను. ఇక ముందయినా కథల విషయంలో శ్రద్ధ చూపించమని కోరుతున్నాను . ఇలా వ్రాసినందుకు మన్నించండి. పుస్తకం చాలా నిరుత్సాహ పరిచింది.

కందుకూరి వెంకట మహాలక్ష్మి, ఢిల్లీ.

"చినుకు"మాసపత్రిక ఆరవ వార్షికోత్సవ ప్రత్యేక సంచికలో ముఖచిత్రం నుండి అన్ని పేజీలూ సాహితీ సుమ పరిమళభరితంగా ఉన్నాయి. పదహారు ఆణిముత్యాల్లాంటి కథలు, పంతొమ్మిది మేలిమి ముత్యాల్లాంటి కవితలు, తొమ్మిది మంచి పగడాల్లాంటి వ్యాసాలు, ఇంకా సమీక్షలు, శీర్షికలు చాలాచాలా బాగున్నాయి. ప్రత్యేకతలు ప్రత్యేకంగా అమరాయి!

సాహిత్యాన్ని ఇంత అందంగా 'చినుకు' ద్వారా తీసుకువస్తున్న సంపాదకవర్గానికి ధన్యవాదాలు! అభినందనలు! శుభాకాంక్షలు!!

"చినుకు"ఆరవ వార్షికోత్సవ సంచికను మరింత నూతన సాహిత్యంతో నింపి మమ్ములను సాహిత్య చిరు జల్లులతో తడిపినందుకు ఈ సందర్భంగా శ్రీ నందూరి వారికి హృదయపూర్వక అభినందనలు. డా॥సి.నారాయణరెడ్డి కవిత చాలా బాగుంది. మీ తెలుగు సాహిత్య చినుకులను ఇంకా ఎన్నో వార్షికోత్సవాలు జరుపుకోవాలని, "చినుకు" తెలుగు సాహిత్యానికి ఎంతో విలువనిచ్చి ఇంకా తెలుగు సాహిత్యానికి మరింత చేయూత ఇస్తున్నందుకు మీకు హృదయ పూర్వక శుభాకాంక్షలు.

అర్. సుందరమూర్తి, కాకినాడ

## మే 30న
## శేషేంద్ర నాల్గవ వర్ధంతి సభ

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ డా॥ బన్నా ఐలయ్య స్మారకోపన్యాసం చేస్తారు.

త్యాగరాజ గాన సభ కళా వేదికలో జరగనున్న ఈ వర్ధంతి సభలో ఆచార్య ననుమాక స్వామి, తిరునగరి, ఇతర సాహితీ వేత్తలు పాల్గొని శేషేంద్రకు నివాళి అర్పిస్తారని గుంటూరు శేషేంద్రశర్మ మెమోరియల్ ట్రస్టు తరపున సాత్యాక్ తెలియజేశారు.

మంచి పుస్తకంతో మరొకసారి:

**అంటరానితనం హిందూసమాజంపై మాయని మచ్చ. శతాబ్దాల తరబడి సంఘ సంస్కర్తలు ఎంత ప్రయత్నించినా యీ దురాచారం నిమ్నజాతులను బాధిస్తూనే వుంది. గాంధీజీ వారిని హరిజనులని అక్కున చేర్చుకున్నా అగ్రవర్ణాలలో మార్పు రాలేదు. హరిజనులపై దాడులు, హత్యాకాండ దేశ స్వాతంత్ర్యం తర్వాత కూడ జరుగుతూండటం బాధాకరం.**

# నైమిశారణ్యం దళిత జీవితం

## డా॥కడియాల రామమోహనరాయ్

**దేశ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఉన్నవ లక్ష్మీనారాయణ గారి మహేతిహాసం 'మాలపల్లి' వచ్చింది. కొన్ని తరాల తెలుగు పాఠకుల్నీ, రచయితల్నీ యీ నవల ప్రభావితం చేసింది.**

**శ్రీ ఎన్.ఆర్.నంది నైమిశారణ్యం (రచనాకాలం 1965, మొదటి ముద్రణ 1969) నవల రాసేనాటికి తెలుగులో దళిత శబ్దం వ్యాప్తిలోకి రాలేదు. ఉన్నవవారు 'మాలపల్లి' లో స్పృశించని కొత్త కోణాలు యీ నవలలో వున్నాయి.**

ఒక హరిజనుడు కష్టపడి చదువుకొని జిల్లా కలెక్టర్ అయిన తర్వాత కూడ ఎన్నో చిక్కులను, అవమానాలను చిత్రహింసలను అనుభవించిన స్థితిని నంది 'నైమిశారణ్యం' లో కళాత్మకంగా చిత్రించారు.

బ్రాహ్మణులు మాలమాదిగలను ప్రేమించి పెళ్ళి చేసుకోవటాన్ని 'మాలపల్లి' ఎక్కడా ప్రస్తావించలేదు.'మాలపల్లి' రచనా కాలానికి (1921) ఆంధ్రలో కులాంతర వివాహాలు ఎక్కువ జరగలేదు. నైమిశారణ్యంలో ఒక బ్రాహ్మణ యువతి మాల యువకుణ్ణి ప్రేమించి పెళ్ళి చేసుకుంటుంది. ఈ పెళ్ళి చేసుకోవటానికి వాళ్ళిద్దరూ ఎదుర్కొన్న ప్రతికూల పరిస్థితులు, కష్టాలను నంది యీ నవలలో విపులంగా వర్ణించారు.

రామదాసు మాల కులంలో పుట్టాడు.చిన్నప్పుడే అతని తల్లిదండ్రులు చనిపోయారు, అనాథగా పెరిగాడు. అతన్ని ఒక స్వామీజీ చేరదీసి బళ్ళో చేర్చాడు. 'స్కాలర్ షిప్' తో చదువుకున్నాడు. కృష్ణశర్మ అనే బ్రాహ్మణ బాలుడు రామదాసుకు స్నేహితుడయ్యాడు. కృష్ణశర్మ కూడ అనాథే. స్కూల్లో బ్రాహ్మణ టీచర్లు కుట్రచేసి రామదాసుకు రావలసిన స్కాలర్‌షిప్ కృష్ణశర్మకు వచ్చే లాగ చేశారు. రామదాసు కృష్ణశర్మపై మనస్సు కష్టపెట్టుకున్నాడు. కాని ఇందులో శర్మ తప్పు ఏమీలేదని గ్రహించి ఎప్పటిలాగ స్నేహాన్ని కొనసాగించాడు. తరువాత తనకుకూడ స్కాలర్‌షిప్ రావటంవల్ల చదువుకోగలిగాడు.

రామదాసుకు కృష్ణశర్మ ప్రాణస్నేహితుడయ్యాడు. అనాథ శరణాలయంలో పెట్టే భోజనం చాలక దాసు ఆకలితో అలమటించేవాడు. శర్మకు బంధువులు దయదలచి పెట్టే భోజనం 'కారియర్'లో కొంత దాసుకు పెట్టేవాడు. ఈ శరీరంలో సగం రక్తం వాడు పెట్టిన భిక్షేనని దాసు తర్వాత కృతజ్ఞత ప్రకటించాడుగూడ.

పై చదువులకు డబ్బులేక రామదాసు రాజమండ్రిలో ప్రభుత్వోద్యోగంలో గుమస్తాగ చేరాడు. ఆఫీసులో అప్పారావు పంతులు అనే బ్రాహ్మణ గుమస్తా లంచగొండి. బీదల్ని బాధించి లంచాలు తీసుకోవద్దని దాసు చెప్పబోతే లెంపకాయ కొట్టాడు. దాసు ఆఫీసర్‌కి రిపోర్టుచేశాడు. అప్పారావు లంచంతీసుకుంటూ పట్టుబడి సస్పెండ్ అయ్యాడు. తర్వాత అతని ఉద్యోగం పోయింది. మాలవాడివల్లే తాను సర్వనాశనం అయ్యానని అప్పారావు ఆక్రోశించాడు.

అప్పారావుకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగపిల్లవాడు. ఆస్తిపాస్తులేమీ లేవు. పెద్దమ్మాయి కౌసల్య చదువు మానుకొని ఉద్యోగం కోసం ప్రయత్నించింది. 'సర్వీస్ కమిషన్ సెలక్షన్‌లో ఆమెకు గుమాస్తా వుద్యోగం వచ్చింది. కర్నూల్‌లో 'పోస్టింగ్'.

రామదాసు ఉద్యోగానికి సెలవుపెట్టి ఆనర్స్ చదివి తర్వాత ఐ.ఏ.యస్ పరీక్ష పాసై ఆఫీసరయ్యాడు. శర్మ గుమస్తాగ మిగిలిపోయాడు. రామదాసు అధికారిగా వున్న ఆఫీసులో కౌసల్య ఉద్యోగినిగా చేరింది. అదే ఆఫీసులో

శర్మగూడ పనిచేస్తున్నాడు. 'కృష్ణశ్రీ' కలం పేరుతో శర్మ రాసిన కథలకు మంచి పేరొచ్చింది. అయితే శర్మే కృష్ణశ్రీ అని ఆఫీసులో కొంత మందికి మాత్రమే తెలుసు. కౌసల్యకు కృష్ణశ్రీ రచనలంటే చాలా ఇష్టం. కాని ఆమెకు శర్మే ఆ రచయిత అని తెలియదు.

దేవాలయంలో హరిజన ప్రవేశంకోసం వెళ్ళిన రామదాసును కొంతమంది బ్రాహ్మణులు అడ్డుకున్నారు. వాళ్ళను దండించకుండ రామదాసు నిగ్రహం చూపాడు.

కౌసల్య ఉద్యోగం చెయ్యటం తండ్రికి, తల్లికి, బామ్మకు ఇష్టం లేదు. అందరితో కలిసి కూచోవటం బ్రాహ్మణ స్త్రీలకు తగదని వాళ్ళ ఉద్దేశ్యం. కాని విధిలేక ఆమె ఉద్యోగం చెయ్యటానికి ఇష్టపడ్డారు.

కౌసల్య కుటుంబ కష్టాలు తెలిసి రామదాసు ఆమెను ఆమె స్వస్థలం రాజమండ్రి పంపించడానికి సహాయపడ్డాడు. ఆమె అప్పారావుగారి కూతురని తెలిసి మరింత సానుభూతి చూపాడు. తనవల్ల ఆ కుటుంబం చితికి పోయిందని చింతించాడు.

రామదాసు 'చిన్న' అనే అనాథ బాలుణ్ణి చేరదీసి తన ఇంట్లో పెట్టుకొని చదువు చెప్పిస్తున్నాడు.

రామదాసు రెండువేల రూపాయలు కౌసల్యద్వారా అప్పారావుకు పంపించాడు. మాలవాడిపై కోపంవున్నా అవసరం కొద్దీ అప్పారావు ఆ డబ్బు తీసుకున్నాడు.

అధికారిగదా అని తమ ఇంటికి భోజనానికి ఆహ్వానించి ఒక బ్రాహ్మణ ఉద్యోగి రామదాసుకు విడిగా ఒకచోట కూర్చోబెట్టి భోజనంపెట్టి అవమానించాడు. అయినా రామదాసు ఏమీ అనలేదు. అతని సహనం గొప్పది.

కౌసల్య రాజమండ్రి చేరిన తర్వాత రామదాసుకూడా అక్కడికి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చాడు. శర్మ అదే ఆఫీస్‌లో అసిస్టెంట్‌గా వున్నాడు. జ్యోతి అనే ఆనర్స్ చదివిన మాదిగ అమ్మాయి కూడ అదే ఆఫీస్‌లో పని చేస్తున్నది.

కౌసల్య, జ్యోతి స్నేహితులయ్యారు. కౌసల్య చాల అందమైనది- జ్యోతి అంత అందగత్తె కాదు.

రామదాసు ఆఫీసులో హెడ్ గుమాస్తా సుబ్బరామయ్య బ్రాహ్మణుడు. కులాహంకారి. సుబ్బరామయ్య తన కూతురు సరళను శర్మకు ఇచ్చి పెళ్ళి చేయాలనుకున్నాడు. దూరపు బంధుత్వాన్ని చూపి ఒంటరివాడైన శర్మను తమ ఇంట్లో వుండమని ఆహ్వానించాడు. మొగమాటంకొద్దీ శర్మ సుబ్బరామయ్యగారి ఇంట్లో వుంటున్నాడు. సరళ అతన్ని తన కాబోయే భర్తగా ఊహించుకున్నది.

జ్యోతికి తల్లి చనిపోయింది. చెప్పుల షాపు ఓనర్ పెరుమాళ్ళుకు ఆమె ఒక్కతే కూతురు. జ్యోతి బాగా చదువుకున్నది. విమర్శ వ్యాసాలు రాస్తుంది. ఇంగ్లీషులో ఆమె రాసిన వ్యాసాలు ప్రముఖ పత్రికలలో ప్రచురితమైనాయి. గొప్పలు చెప్పుకునే తరహా మనిషికాదు. ఉద్యోగం చెయ్యవలసిన అవసరం లేకపోయినా కాలక్షేపంగా చేస్తున్నది.

శర్మ జ్యోతి సన్నిహితులయ్యారు. సుబ్బరామయ్య శర్మను మాల మాదిగలతో పూసుకు తిరగకుండా చెయ్యాలని చూశాడు. శర్మ ఆ మాటలు పట్టించుకోలేదు.

సరళతో శర్మ తానామెను పెళ్ళి చేసుకోలేనని, జ్యోతిని పెళ్ళి చేసుకుంటానని చెప్పాడు. సరళ హతాశురాలైంది. అయినా శర్మపై అభిమానంతో తల్లిదండ్రులతనిపై కోపగించకుండ తనకే అతన్ని పెళ్ళి చేసుకోవటం ఇష్టం లేనట్టు చెప్పదలచింది.

కౌసల్య తన నాలుగు జతల గాజులు రెండు నెక్లెస్‌లు, పలకసర్లు, వాచీ తమ్ముడు, చెల్లెళ్ళ చదువుల కోసం ఖర్చుపెట్టేసింది. కౌసల్యకు సహాయం చేయటంకోసం ఆమెను చిన్నాకు ట్యూషన్ చెప్పమన్నాడు రామదాసు. నెలకు డెబ్బై రూపాయలు ఇస్తున్నాడు.

కౌసల్యను శర్మకు ఇచ్చిపెళ్ళి చెయ్యాలని ఆమె తల్లిదండ్రులు అనుకున్నారు. ఆలోచించి చెప్తానన్నది కౌసల్య.

సంగదాసు అనే ఒక మాదిగ ఆఫీసర్ పెరుమాళ్ళుకు దూరపు చుట్టం. అతను జ్యోతిని పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు. అతని ప్రవర్తన నచ్చక జ్యోతి అతన్ని ఇష్టపడలేదు.

శర్మ జ్యోతిని మనస్ఫూర్తిగా ప్రేమించాడు. ఆమెను పెళ్ళి చేసుకుంటానన్నాడు. ఆమె చాలా ఆనందించింది. శర్మ చాకుతో తన బొటన వేలిమీద గాటుపెట్టుకొని రక్తంతో ఆమె నుదుట తిలకందిద్దాడు. వాళ్ళ పెళ్ళి అయిపోయింది.

శర్మచేత తను రాసిన కథలు దిద్దించుకోవడానికి అప్పుడప్పుడు వచ్చే



జి.వి.ఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదిక, హైదరాబాద్‌నందు ఏర్పాటు చేసిన అష్టావధానం కార్యక్రమంలో అవధాని జి.యం.రామశర్మను సత్కరిస్తున్న ద్వా.నా.శాస్త్రి, డా॥ఒ.యస్.రెడ్డి చిత్రంలో పొత్తూరి సుబ్బారావు, యం.దత్తాత్రేయశర్మ, గుదిబండి వెంకటరెడ్డి, కళావెంకట దీక్షితులు ఉన్నారు.

చిన్న సరళకు సన్నిహితమైనాడు.

కౌసల్యకు వున్న ఆర్థిక ఇబ్బందులు తెలిసి జ్యోతి తానేదైనా సహాయం చెయ్యాలనుకున్నది. కౌసల్య తమ్ముడికి తన తండ్రి చెప్పుల దుకాణంలో లెక్కలు రాసే పని ఇప్పిస్తానన్నది. 'నో! థేంక్స్! మెనీమెనీ థేంక్స్' అన్నది కౌసల్య. ముఖం మాడ్చేసుకున్నది. ఆమెకు ఏడ్పొచ్చినంత పనయింది. చివరకు ఇంత బ్రాహ్మణ పుటకపుట్టి చెప్పుల దుకాణంలో లెఖ్ఖలు చూసేందుకు పంపించాలా? అంతకంటే చావడం మేలు. "ఇంకెప్పుడూ ఇటువంటి సలహా లివ్వకు, థేంక్స్ జ్యోతీ అన్నది. జ్యోతి బాధపడింది."

కౌసల్య తండ్రికి 'హార్ట్ ఎటాక్' వచ్చింది. రామదాసు 'డాక్టర్'ని పంపించి డబ్బు ఇచ్చి సహాయపడ్డాడు.

జ్యోతి శర్మల పెళ్ళికి పెరుమాళ్ళు ఇష్టపడ్డాడు. తన కులం వాళ్ళు వెలి వేస్తారని తెలిసినా తెగించాడు.

శర్మ పెళ్ళి విషయం సుబ్బరామయ్య ఇంట్లో కల్లోలం సృష్టించింది. వాళ్ల పెళ్ళికి రామదాసే కారకుడని తలచిన సుబ్బరామయ్య అతనిపై పగబట్టాడు.

కౌసల్య రామదాసును పూసుకు తిరగటాన్ని ఆమె అమ్మా, నాన్నా భరించలేకపోయారు. తన శీలాన్ని శంకించినందుకు కౌసల్య దుఃఖించి, తాను ఉద్యోగం మానేసి ఇంట్లోనే వుండిపోతానన్నది. కఠినంగా మాట్లాడినందుకు తనను క్షమించమని ఆమె తండ్రి బతిమాలాడు.

మాదిగ పెద్దలు పెరుమాళ్ళును కులంలోంచి వెలి వెయ్యటానికి పూనుకున్నారు. పెరుమాళ్ళు దుకాణంలో పనిచేసే మాదిగలను పని మానెయ్యమన్నారు. కాని వాళ్ళు అందుకు ఇష్టపడలేదు. పని మానాలంటే తమకు మరొక కూలిపని ఇప్పించమన్నారు. పెద్దలకు అంత శక్తిలేదు. 'కులం లేకపోతే బతగ్గలం కాని, కూళ్ళేకపోతే బతకనేం!' అని వాళ్ళు స్పష్టంగా చెప్పేశారు.

తమకు తాగటానికి డబ్బిస్తే కులంలో వుండనిస్తామని కొందరు మాదిగలు పెరుమాళ్లుతో బేరాలు సాగించారు. పెరుమాళ్ళు డబ్బు ఇవ్వటానికి ఇష్టపడలేదు. మాదిగలు పెరుమాళ్ళు ఇంటిమీద దాడిచేసి శర్మ తల పగలగొట్టారు. జ్యోతి స్పృహతప్పి పడిపోయింది. పెరుమాళ్ళు మనుషులొచ్చి వాళ్ళతో తలపడిన తర్వాత వాళ్ళు పారిపోయారు. రామదాసు శర్మను ఆస్పత్రికి చేర్చి చికిత్స చేయించాడు.

రామదాసు కౌసల్యతో తానామెను ప్రేమిస్తున్నట్లు చెప్పాడు. ఆమె అతన్ని పెళ్ళి చేసుకోవటానికి ఇష్టపడింది.

చిన్న సరళను ప్రేమిస్తున్నట్లు తెలుసుకొని సుబ్బరామయ్య, అతని మనుషులు సరళ రాసినట్లొక ప్రేమ లేఖ రాసి, అర్ధరాత్రి తమ ఇంటికి రప్పించి, చావచితక కొట్టి కాల్చిన ఇనప కడ్డీతో అతని కళ్ళు పొడిచివేసి, ఒక గోనె సంచీలో వేసి గోదావరిలో పడవేశారు. పడవవాళ్ళు ఆ గోనె సంచి విప్పి చూసేసరికి 'చిన్న' కొనవూపిరితో వున్నాడు. రామదాసు ఎంత ప్రయత్నించినా డాక్టర్లు అతన్ని బతికించలేకపోయారు.

తనకు పెళ్లిచూపులు ఏర్పాటు చేసిన తల్లిదండ్రులకు కౌసల్య తాను రామదాసును పెళ్లి చేసుకోబోతున్నట్లు చెప్పేసింది. వాళ్ళామె నిర్ణయానికి నిర్ఘాంతపోయారు.

కౌసల్య ఇల్లువదలి జ్యోతి యింటికి వచ్చేసింది. తనకు కొన్నాళ్ళు ఆశ్రయం ఇమ్మని కోరింది.

# భళారే మేడే!

## సజ్జా వెంకటేశ్వర్లు

భళారే మేడే
అంబ భళారే మేడే!
మేడేకి చిందులు
మేకపోతు విందులు
తాగుబోతు పార్టీలు
రికార్డింగ్ డాన్సులు!
తలలు తెగుతుంటే
చెవి పోగుల కోసం ఏడ్చినట్టు
ఆహా!
భళారే మేడే
అంబ భళారే మేడే!
కళకళలాడిన కంపెనీలు
కనుమరుగై పోతున్నాయ్!
చిన చేపను పెద్దచేప
చినమాయను పెనుమాయ...
ప్రపంచం వాళ్ల గుప్పిట్లో చిక్కి
గిజగిజలాడి చస్తూనే ఉంది!
ఓహో!
భళారే మేడే!
అంబ భళారే మేడే!
మోగిమోగి సైరన్ కూతలు
మొద్దుబారిపోతున్నాయ్!
తిరిగి తిరిగి యంత్రభూతాల్
అరిగి అరిగి అలసి నిద్రపోతున్నాయ్!
పనిగంటల తగ్గింపు కాదు
పనులే కోల్పోయి ఉన్నాం!
ఊఁ! భళారే మేడే
అంబ భళారే మేడే!
శతాబ్దాలుగా అందిన స్ఫూర్తి
చెదలు పట్టి మూల్గుతుంది.
వేడి నెత్తుటి అగ్నిశ్వాసలతో
రేపటి స్వచ్ఛమైన మేడేలు
అందుకుంటామన్న ఆశ బతికిస్తుంది!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=178**